• వైభవంగా కొమురెల్లి మల్లన్న కల్యాణం
• మందు మానేస్తే కంటినిండా నిద్ర
• మెడికల్ పీజీ కౌన్సెలింగ్ ఆన్‌లైన్‌లోనే
• 140 భాషల్లో పాట..కేరళ యువతి రికార్డు
• 2025 గగన్‌యాన్ : కేంద్రమంత్రి
..లోపలి పేజీల్లో



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA




సహజ ప్రతిభ

టెన్నిస్‌లో దూసుకెళ్తున్న తెలంగాణ ప్లేయర్

మూడు ఐటీఎఫ్ టైటిల్స్ కైవసం

› 14


సోమవారం MONDAY 8.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 194 ‖ వెల (Price) రూ.6.50 | ద్వాదశి

సోమవారం, సూర్యోదయం: 6-48, సూర్యాస్తమయం: 5-57. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: ద్వాదశి రాత్రి 11-59 వరకు. నక్షత్రం: అనురాధ రాత్రి 10-03 వరకు. వర్జ్యం: రాత్రి 3-27 నుంచి తెల్లవారుజామున 4-59 వరకు. రాహుకాలం: ఉదయం 8-12 నుంచి ఉదయం 9-35 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-44 నుంచి పగలు 1-29 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-58 నుంచి పగలు 3-42 వరకు. అమృతకాలం: పగలు 11-41 నుంచి పగలు 1-16 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


• గెట్‌వెల్‌సూన్...



ఆదివారం జూబ్లీహిల్స్ నందినగర్‌లోని బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ నివాసానికి రాష్ట్ర మాజీ గవర్నర్ నరసింహన్ దంపతులు విచ్చేశారు. కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, ఆయనను పరామర్శించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

• ఆటో డ్రైవర్ల ఆందోళన.. దద్దరిల్లిన ధర్నాచౌక్



మహిళలకు ఉచిత ప్రయాణ స్కీంతో నష్టపోయిన తమను రాష్ట్ర ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ ఆదివారం హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు ధర్నాచౌక్‌లో తెలంగాణ ఆటో మోటార్ డ్రైవర్స్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్లు.

# "తెలంగాణ పదాన్నే.. చెరిపేసే కుట్ర

బీఆర్‌ఎస్ లేకుంటే రాష్ట్రానికి ముప్పే

## అబద్ధం ముందు అభివృద్ధి ఓడిపోయింది: కేటీఆర్



తెలంగాణ భవన్‌లో నిర్వహించిన జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**కేసీఆర్‌పై ప్రజల్లో చెక్కుచెదరని అభిమానం**

**ఇక భవిష్యత్తు అంతా బీఆర్‌ఎస్ పార్టీదే**

**చిన్న పొరపాట్లతోనే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి**

**పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పొరపాట్లు జరగనివ్వం**

**అప్పులను చూపి సర్కారు తప్పించుకొనే ఎత్తు**

**కాంగ్రెస్ హామీలను మర్చిపోకుండా చూద్దాం**

**జహీరాబాద్ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు**

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ): ఒకనాడు అసెంబ్లీలో తెలంగాణ పదాన్ని నిషేధించిన శక్తులు, ఇవ్వాళ తెలంగాణ పదాన్నే చెరిపేసేందుకు కుట్ర చేస్తున్నాయని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. అటువంటి శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. నిజం గడప దాటేలోపే అబద్ధం ఊరంతా తిరిగొచ్చినట్టు కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ చేసిన అబద్ధపు, అసత్య ప్రచారాలతో ఓడిపోయిందని అన్నారు. ప్రజల్లో కేసీఆర్ › 2వ పేజీలో

### కాంగ్రెస్ పాలనలో యూరియా కొరత

ఇచ్చిన హామీలన్నీ అమలుచేయాలి

మేము గెలిచినా, ఓడినా ప్రజాపక్షమే

గృహలక్ష్మి లబ్ధిదారులందరినీ 'ఇందిరమ్మ' పథకంలో చేర్చాలి

మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి

› 2



## విదేశీ విద్యలో బీసీలకు కత్తెర?

టాప్ 50 యూనివర్సిటీలకే వర్తింపు!

పన్ను చెల్లింపుదారులకు పథకం లేనట్టే

ఆ దిశగా మార్గదర్శకాల్లో మార్పులు

అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు

ఏటా 300 మందికి 20 లక్షల స్కాలర్‌షిప్

ఇప్పటికే దాదాపు 2,700 మందికిపైగా లబ్ధి


ప్రస్తుతం ఫాల్ సీజన్‌కు సర్టిఫికెట్ల వెరిఫికేషన్

ఈ ఒక్కసీజన్‌కే 2,665 మంది దరఖాస్తు

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ): విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసించేందుకు బీసీ విద్యార్థులకు ఇస్తున్న మహాత్మాజ్యోతిబా పూలే ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పథకంలో మార్పులు చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించినట్టు తెలిసింది. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన ఈ పథకం మార్గదర్శకాలను మార్చేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతున్నట్టు సమాచారం. విదేశాల్లోని అన్ని యూనివర్సిటీలకు కాకుండా కొన్నింటికే ఈ పథకాన్ని వర్తింపచేయాలని భావిస్తున్నట్టు విశ్వసనీయంగా తెలిసింది. ఈ పథకం కింద విదేశీ విశ్వవిద్యాలయాల్లో చదివే బీసీ విద్యార్థులకు ప్రభుత్వం రూ.20 లక్షల ఆర్థికసాయం అందిస్తున్నది. ఫలానా వర్సిటీ అన్న తేడా లేకుండా ఎక్కడ సీటు వచ్చినా › 10వ పేజీలో

## నువ్వా.. నేనా? కుమ్రం పులి

### అభయారణ్యంలో పులుల ఆధిపత్య పోరు



కొత్తవాటి రాకను ఒప్పుకోక భీకర యుద్ధం

కాగజ్‌నగర్ పరిధిలో తొలిసారి ఆడపులి మృతి

మహారాష్ట్ర చంద్రాపూర్‌లో 7 మృత్యువాత

ప్రమాదం పొంచి ఉన్నదని నిపుణుల హెచ్చరిక

"ప్రాదేశిక ప్రాంతాలపై ఆధిపత్యం కోసం మనుషులే కాదు..జంతువులు కూడా కొట్లాటకు దిగుతాయి. తమ ప్రాంతంలోకి కొత్త జంతువుల రాకను తీవ్రంగా ప్రతిఘటిస్తాయి. ఇందుకు కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ అటవీ కారిడార్ పరిధిలోని మహారాష్ట్ర సరిహద్దు దరిగాం అటవీ ప్రాంతంలో రెండు పులుల మధ్య జరిగిన పోరాటమే నిదర్శనంగా నిలుస్తున్నది. అటవీ ప్రాంతంలో తొలిసారి మరో పులితో జరిగిన భీకర పోరులో ఓ ఆడ పులి తనువు చాలించింది. ఈ ఘటన అటవీశాఖ అధికారులను తీవ్ర కలవరానికి గురి చేసింది. మున్ముందు మరిన్ని ఘటనలు జరిగితే ఎలా అన్న ఆందోళన నెలకొన్నది. › 3

## ప్రజాపాలనకు 'ఎంట్రీ' కష్టాలు!

పదిరోజుల్లో 1.25 కోట్ల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం అసాధ్యమే

ఒక ఆపరేటర్ రోజుకు 60 మాత్రమే పూర్తి

మరోవైపు వెంటాడుతున్న సర్వర్ సమస్యలు

చేతులెత్తేస్తున్న డాటాఎంట్రీ ఆపరేటర్లు

ప్రజాపాలన దరఖాస్తులపై సైబర్ నేరగాళ్ల కళ్లు

› 11

బేగంపేట్ మెట్రోభవన్‌లో సీఎం క్యాంపు ఆఫీస్!

సెక్యూరిటీ, ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం

› 11

కర్ణాటక సర్కారులో ముసలం!


జార్కిహోళి నివాసంలో దళిత నేతల సమావేశం

మరిన్ని డిప్యూటీ సీఎం పదవులకు నేతల పట్టు

› 7

# ఆరేండ్లలో 63% వృద్ధి

### తెలంగాణలో జీఎస్టీ వసూళ్లు అదుర్స్.. బడ్జెట్ అంచనాలో 59% రాబడి



2018-19 తొలి 8 నెలల్లో 18,964 కోట్లు

ఈ ఆర్థిక సంవత్సరంలో 30,048 కోట్లు

జీఎస్టీ వసూళ్లలో ఆది నుంచి తెలంగాణ సత్తా

కేసీఆర్ సర్కారు సంస్కరణలే కారణం

తాజా నివేదికలో కాగ్ స్పష్టీకరణ

హైదరాబాద్, జనవరి 7 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు ఏటేటా గణనీయంగా వృద్ధి చెందుతున్నాయి. జీఎస్టీ అమల్లోకి వచ్చిన 2018-19 ఆర్థిక సంవత్సరంలోని తొలి ఎనిమిది నెలల్లో రూ.18,964 కోట్ల వసూళ్లు రాబట్టిన రాష్ట్రం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని ఇదే కాలంలో దాదాపు రూ.30,048 కోట్ల వసూళ్లు సాధించినట్టు తాజా నివేదికలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించింది. అంటే.. గత ఆరేండ్లలో ఈ వసూళ్లు ఏకంగా రూ.11,084 కోట్లు (63 శాతం) పెరిగినట్టు లెక్క. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తర్వాత ఉద్యమ నేత కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ ప్రబల ఆర్థిక శక్తిగా ఎదగడమే ఇందుకు › 2వ పేజీలో



## సమాచారమివ్వకుండానే హైకోర్టుకు భూమి

చెప్పాపెట్టకుండా లాగేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం


వ్యవసాయ, ఉద్యాన వర్సిటీలకు భూకటకట

ఏకపక్షంగా ఉత్తర్వులు జారీచేసిన సర్కారు

ప్రత్యామ్నాయ భూమి ఇవ్వడంపై చర్చే లేదు

ప్రభుత్వంపై ప్రొఫెసర్లు, విద్యార్థుల ఆగ్రహం

› 11







### ఫారిన్ చదువు.. ఇవి తెలుసుకొంటేనే సులువు

సంస్కరణపథంలో సాగుతున్న దేశాలు.. ఇమ్మిగ్రేషన్‌కు సరికొత్త నిబంధనలు

అక్కడి విధానాలపై విద్యార్థులు పరిపూర్ణ అవగాహన పెంచుకోవాల్సిందే › 10



## సోషల్ మత్తులో యువత చిత్తు!

సగటున 7 గంటలు సోషల్‌మీడియాలోనే

అబ్బాయిలు 6 గంటల 45 నిమిషాలు

అమ్మాయిలు 7 గంటల 5 నిమిషాలు

సోషల్ మీడియాకు బానిసగా యువత!

ఐఐఎం-రోహ్‌తక్ అధ్యయనంలో వెల్లడి

› 7